

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 14 నవంబరు 2025 పేజీలు 8


## సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో గల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం ఆమె నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలో గల భాగ్య లక్ష్మి కాటన్ మిల్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న మౌలిక వసతి సదుపాయాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.



అమ్మకానికి తీసుకొచ్చిన పత్తి రైతుతో మాట్లాడి పత్తి ని మిల్ కు ఎలా తీసుకొచ్చారని ప్రశ్నించగా కపాస్ యాప్ ద్వారా స్లాట్ ను బుక్ చేసుకున్నానని, గురువారం స్లాట్ ఉండటంతో మిల్లుకు పత్తిని తీసుకుని వచ్చానని ఆ రైతు కలెక్టర్ కు తెలిపారు. రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు చేపట్టాలని, ప్రతిరోజు కొనుగోలు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోని కాంటాను, డంపింగ్ లను చూశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యాలయ కార్యదర్శి,సూపర్ వైజర్, సీ సీ ఐ అధికారులు, మిల్ యజమాని, రైతులు పాల్గొన్నారు.

## ఊట్కూర్‌లో మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించిన

**- మంత్రి వాకిటి శ్రీహరి**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమల, మత్స్య, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గురువారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఆర్డీవో రామచంద్ర నాయక్ లతో కలిసి మినీ స్టేడియం ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పోలీస్ క్వార్టర్స్ సమీపంలో ఇప్పటికే ఉన్న 3 ఎకరాల భూమితో పాటు మరికొంత అదనపు స్థలాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. మినీ స్టేడియం ఏర్పాటుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, క్రీడా మైదానం కోసం సర్వే చేపడితే నిధుల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అంతేకాక, అఖిలపక్ష నాయకులు ఊట్కూర్‌లోని 100 ఏళ్ల నాటి ఆటస్థలం అన్యాక్రాంతం అవుతున్నదని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, క్రీడా మైదానం ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాక్రాంతం కాకుండా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్ చందర్ నాయక్, తహసిల్దార్ చింతా రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, సర్వేయర్ జయశంకర్, ఇన్‌చార్జి ఎంపీవో శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు డి. విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం. భాస్కర్, మాజీ జెడ్పిటీసీ అరవింద్ కుమార్, మాజీ ఎంపిటీసీ దొబ్బలి హనుమంతు, కురువ ఆశప్ప, కురువ వెంకటేష్, గజలపోల రమేష్, అడ్వకేట్ భరత్, శెట్టి వెంకటేష్, కొక్కు లింగం, కోరం మహేష్, మోహన్ రెడ్డి, గంగాధర్ చారి, షమీ తదితర అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# గోదాంలో గోల్ మాల్...!

- చిట్యాల గోదాంలో నాసిరకం బియ్యం నిల్వ చేసేందుకు పథకం
- మిల్లర్స్‌తో గోదాం సిబ్బంది కుమ్మక్కు
- ఓ మిల్లర్ గోదాంలో ఒక ఏసీకే నాసిరకం బియ్యం నిల్వ చేసినట్లు ఆరోపణలు
- అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- ఉన్నతాధికారుల దాడులతో వెలుగులోకి నయా బాగోతం
- మాముళ్ళ మత్తులో అధికారులు
- అక్రమార్కులకే వత్తాసు.. వారికే అండదండలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** అడ్డదారిలో కోట్లు దండుకోవడానికి రుచి మరిగిన అక్రమార్కులు... నాణ్యత గల బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ... నాసిరకం పీడీఎస్ సన్నబియ్యం గోదాంలో నిల్వ చేసి మరింత పెద్ద మొత్తంలో సంపాదించేందుకు వనపర్తి మండల పరిధిలోని ఓ మిల్లర్ పావులు కదుపుతున్న విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది..దీంతో జిల్లా ఉన్నతాధికారి, సివిల్ సప్లై అధికారులు చేసిన దాడుల్లో దాదాపు 540 బస్తాల నాసిరకం సన్నబియ్యం గుర్తించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ వ్యవహారంలో గోదాంలోని సిబ్బంది సదరు మిల్లర్ తో చేతి వాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ముడుపులకు అలవాటు పడి చోద్యం చూస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**గోదాంలో మిలర్స్ మాయ జాలం :**
జిల్లాలో సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైస్ మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కావాలనే ఆలస్యం చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యంగా ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ అక్రమంగా ఆర్జిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్‌మిల్లుల నిర్వాహకులు సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి తిరిగి బియ్యం రూపంలో పౌరసరఫరాల శాఖకు నిర్ణీత గడువులోగా ఇవ్వాల్సి ఉంటుంది.కానీ కొందరు మిల్లర్లు నాణ్యమైన బియ్యాన్ని బ్లాక్‌లో విక్రయిస్తూ సర్కార్‌కే టోకరా వేస్తున్నారని, ఎలాంటి అనుమానం రాకుండా విడుతల వారీగా పౌరసరఫరాల శాఖకు నాసిరకం బియ్యాన్ని అందిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం విడ్డూరమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే గత మూడు రోజుల క్రితం వనపర్తి మండలానికి చెందిన సదరు మిల్లర్ నాసిరకం బియ్యాన్ని చిట్యాల గోదాంకు తరలించి

మిగతా 2లో

# గోదాంలో గోల్ మాల్...!

(మొదటిపేజీ తరువాయి)





గోదాం అధికారి సహాయంతో అక్కడ రహస్యంగా నిల్వ చేసినట్లు తెలిసింది. బియ్యం క్వాలిటిలో 36శాతం నూకలు వచ్చిన అక్కడి సిబ్బంది సహకారంతో నిల్వ చేసినట్లు తెలుస్తోంది. కానీ సంబంధిత అధికారి క్వాలిటి చెకింగ్ తనిఖీలో అసలు విషయం బయటకు వచ్చింది. దాదాపు 540 బస్తాల నాసిరకం బియ్యం ఉన్నట్లు క్వాలిటి చెకింగ్ లో గుర్తించారు. ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో వారి తనిఖీల్లో అసలు విషయం బయటకు వచ్చింది.

**36 శాతం నూకలు వచ్చిన గోదాంలో నిల్వ :** వనపర్తి పరిధిలోని ఓ మిల్లర్ క్వాలిటి లేని బియ్యం చిట్యాల గోదాం లో (1ఏసికే) 540 బస్తాల బియ్యం గోదాం సిబ్బందితో కలిసి గోదాం నెట్ పై ఎవ్వరికి కనబడకుండా నిల్వ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే గత మూడు రోజుల క్రితం ఓ టీఏ అధికారి వాటి క్వాలిటి పరిశీలించడంతో 36 శాతం నూకలు వచ్చాయి. అయినప్పటికీ అక్కడి సిబ్బంది సహకారంతో నిల్వ చేయించారు. అందులో నూకలు, పురుగుల బియ్యం చూసి ఓ టీఏ అధికారి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. గురువారం జిల్లా ఉన్నతాధికారి, సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేపట్టడంతో అసలు విషయం బయట పడినట్లు తెలుస్తుంది. క్వాలిటి లేని బియ్యం గోదాం లో ఎలా నిల్వ చేస్తారని అక్కడ ఉన్న వారిని నిలదీసినట్లు తెలిసింది. దీనిపై సంబంధిత సివిల్ సప్లై శాఖ డీఎం. జగన్మోహన్ ను వివరణ కోరగా... చిట్యాల గోదాం ను సందర్శించడం జరిగింది. అక్కడ అన్ని మిల్లుల బియ్యం క్వాలిటీ గురించి రిపోర్ట్ ఇవ్వమని అడిగాం.. దీని గురించి సమాచారం రాలేదు.. విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాం. ఇది ఇలా ఉండగా చిట్యాల గోదాంలో నాసిరకం బియ్యం నిల్వలు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో జిల్లా జెయింట్ కలెక్టర్, సివిల్ సప్లై డియంతో కలిసి సందర్శించారు. గోదాంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం ఇందుకు బాద్యులైన మేనేజర్, సిబ్బందిపై చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.

# ట్రిపుల్ ఐ.టి.ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- విద్యార్థులతో ముఖాముఖి**

**- సదుపాయలు, సౌకర్యాలను గురించి ఆరా**

**- ప్రణాళిక బద్ధంగా చదువుతూ లక్ష్య సాధన కు కృషి చేయాలి**

**- బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**





**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** జిల్లాకు తలమానికంలా రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐ.టి) నిలువనుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం ఉదయం కలెక్టర్ స్వయంగా ట్రిపుల్ ఐటీని సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ చదివే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను గురించి, భోజన వసతి, విద్యా బోధన, ప్లే గ్రౌండ్, కల్చరల్ యాక్టివిటీస్ గురించి అడిగి తెలుసుకున్నారు. మెస్ లో వంటగదికి వెళ్లి వంటకాలను సైతం పరీక్షించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ప్రతీరోజు విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను కనుక్కున్నారు. ఆ తరువాత తరగతి గదులను సందర్శించారు. విద్యార్థుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ యేడాది ట్రిపుల్ ఐటీలో చేరిన విద్యార్థుల్లో ఎంతమంది ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చింది, వారిలో ఎంతమంది తెలుగు మీడియం బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చిన విషయాన్ని తెలుసుకున్నారు. ఈ ప్రథమ బ్యాచ్ బాగా చదివితే తరువాత వచ్చే బ్యాచ్ లకు ఆదర్శంగా ఉంటుందన్నారు. ఆ తదనంతరం విద్యార్థులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. మొబైల్ ఫోన్ల వల్ల కలిగే దుష్ప్రయోజనాలను గురించి వివరించారు. సమయం విలువను గుర్తు చేస్తూ ప్రణాళిక బద్ధంగా చదవాలని, లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులకు ఉద్భోదించారు. వీలైనంత త్వరలోనే స్పోర్ట్స్ క్లబ్, కల్చరల్ క్లబ్ లను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ గారికి సూచించారు. మంచిపుస్తకాలు, మ ప్రోత్సాహాన్నిచ్చే సినిమాల పేర్లు చెబుతానన్నారు. వాటిని ప్రొజెక్టర్ ద్వారా పిల్లలకు ప్రదర్శించాలని కలెక్టర్ కోరారు. ప్లే గ్రౌండ్ శుభ్రం కొరకు మున్సిపల్ అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు కాలుష్యంగా మారుతున్నాయి...?



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పచ్చదనం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుతుంటే మరోపక్క బొగ్గు తయారీ పచ్చని చెట్లను పాడు చేస్తూ పరిసరాలు కాలుష్యంగా మార్చేస్తున్నారు. ఐదు సంవత్సరాల నుంచి తథాంగం జరుగుతున్న ఫారెస్ట్. పోలీసు. రెవెన్యూ శాఖ అధికారులు పట్టి చుకోకపోవ డం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. చెట్లను నరికి కట్టెలను వరుసగా క్రమంలో అమర్చి నిప్పు పెట్టి రాత్రి పగలు అంటుకొని బొగ్గులుగా తయారు చేయడం జరుగుతుంది. ఈ బొగ్గుకు వర్షాకాలం మంచి డిమాండు ఉండడంతో బొగ్గుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా పరిమళిస్తుంది. వివరాల వెళితే.. ఉండవెల్లి మండల పరిధిలోని బైరాపురం బసాపురం శివారు మధ్యన రోడ్డుకు సమీపంలో బొగ్గులు తయారు చేయడం జరుగుతుంది. ఆంధ్ర ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చి కుటుంబాలు నివాసాలుగా ఉండే బొగ్గును ఉత్పత్తి చేయడంలో వారికి సాటి ఎవరు లేరు. బొగ్గుని సంచుల్లో నింపి ముఖ్య పట్టణ ప్రాంతాలకు హైదరాబాదు సిటీ కేంద్రాలకు వాహనాల ద్వారా తరలించడం జరుగుతుంది. ఇదంతా జరిగించేది గద్వాల జిల్లాలోని ఒక వ్యక్తి అధికారుల అండదండలతో నడిపిస్తున్నాడనేది వినికిడి. అధికారులకే మామూలు ఇచ్చి పర్మిషన్ తీసుకొని పంపిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ ప్రాంతం భూమిలో ఫ్లోరైడ్ వాటర్ ప్రభావంతో ఇక్కడ పంటలు పండక పొగాకు తప్ప ఏ పంట కూడా పండదని ఇక్కడ ప్రజలు వ్యవసాయ కూలీలు గా ఏర్పడి ఇతర ప్రాంతాల్లో వెళ్లి పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. భూమి నిస్సారంగా మారిపోవడంతో ఇక్కడ ప్రజలు వ్యాపార రంగాల్లోనూ సమీప కర్నూలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వెళ్లి పనులు చేసుకునే పరిస్థితి కనబడుతుంది. ప్రకృతి సంపద కాలుష్యమైపోతుంటే కాపాడాల్సిన అధికారులే పర్మిషన్ల పేరుతో ప్రకృతిని నాశనమయ్యే చేసే పరిస్థితి దాపురి

## అడ్డాకులలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



**అడ్డాకుల సూర్య న్యూస్:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో ఎస్ ఐ ఆర్ డి స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రం లో ఆర్బిఐ వర్క్ షాప్/ ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన కార్యక్రమము నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ మేనేజర్ మణిదీప్ పాల్గొని ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను వివరించారు . అలాగే ఎస్బిఐ చేస్తున్న సేవలను కస్టమర్లకు అందుతున్న ప్రయోజనాలు, సామాజిక ఇన్సూరెన్స్ పథకాలు అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన క్లోజ్ అయిన పాత ఖాతాలను పునరుద్ధరించి ఎవరి డబ్బులు వాళ్లకు ఇవ్వడము గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి సామాజిక భద్రత ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు ఖాతాల రకాలు, పొదుపుల రకాలు బ్యాంకు లోన్ల యొక్క ప్రాముఖ్యత, సుకన్య సమృద్ధి యోజన బ్యాంకు సేవలు సమర్థవంతంగా ఉపయోగించుకోవడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఆర్థిక అక్షరాస్యత ద్వారా ఆర్థిక నేరాలు జరగకుండా ఓటీపీలు చెప్పకుండా సంపాదించిన డబ్బును రక్షించుకోవాలని తెలిపారు. బ్యాంకు సేవలపై డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ పండు క్రింద శిక్షణ ఇవ్వడానికి శశికళ రెడ్డి శివుడు కళాజాత బృందం నారాయణ, పాల్గొని సంపూర్ణ ఆర్థిక అక్షరాస్యత అవగాహన శిక్షణ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు అపెక్స్ విద్యార్థులు



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అపెక్స్ సెంట్రల్ స్కూల్ బయమ్మతోట బ్రాంచ్ విద్యార్థులు హనుమంతు, భరత్ ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రకాష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 ,16, 17 తేదీల వరకు కరీంనగర్ లో నిర్వహించే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో విద్యార్థులు పాల్గొంటారు. ఈ పోటీలకు ఎంపికైన వారిని పాఠశాల డైరెక్టర్ రామారావు, ప్రిన్సిపల్ చైతన్య ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కల్పించాలి: 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణంలోని 24 వార్డు బండార్ నగర్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు ,తీగల చుట్టూ అల్లుకోవడం జరిగిందని, దీనివల్ల విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ ఆరోపించారు. గురువారం వనపర్తి మున్సిపల్ కమిషనర్ కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు పెరగడం వల్ల విద్యుత్ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని,కావున విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ట్రాన్స్ఫారం చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించాలని, చుట్టూ రక్షణగా కంచె ఏర్పాటు చేసి స్థానిక ప్రజల సమస్యను తీర్చాలని కోరారు.

## భవిత భవనంను పరిశీలించిన - అదనపు కలెక్టర్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నిర్మిస్తున్న భవిత కేంద్రం భవనాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఈ కేంద్రంలో నిర్మాణ పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణ నాణ్యత విషయంలో రాజీపడకుండా,అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కారుకొండలోని మండల పరిషత్,జిల్లా పరిషత్ పాఠశాలలను,అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. కలెక్టర్ వెంట డిప్యూటీ ఈఈ వెంకట్ రెడ్డి,సీఎమ్ఓ సుధాకర్ రెడ్డి,ఎంపీడీవో జయరాం నాయక్,ఈడబ్ల్యూఐడిసి ఏఈ జమ్యా నాయక్,ఎంఈఓ నాగ్యానాయక్,పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం: మేడికొండ సామేలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిని అరెస్టు చేయాలని డిమాండ్





**ఐజ సూర్య న్యూస్ :** ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నవంబర్ 17న తలపెట్టిన 'చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ నిరసన' కార్యక్రమానికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం నాడు ఐజ మండల కేంద్రంలోని స్థానిక మేడికొండ చౌరస్తాలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడికొండ సామేలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మేడికొండ సామేలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై దాడి చేసిన న్యాయవాది రాకేష్‌ను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం బాధాకరమని తీవ్రంగా విమర్శించారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 17న ఢిల్లీలో జరగబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లాలోని ప్రతీ దళిత సోదరుడు ఢిల్లీలో జరిగే ఈ చారిత్రక నిరసన కార్యక్రమంలో భారీగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయిజ జానయ్య, సురేష్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్రెడ్డిపల్లిలో ఈదమ్మ ఆలయాన్ని సందర్శించిన ముదిరాజ్ సంఘం నాయకులు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మల్రెడ్డి పల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఈదమ్మ తల్లి ఆలయంలో మండల ముదిరాజ్ సంఘం నాయకులు గురువారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కావలి మొగులప్ప, వన్నాడి నారాయణ ,బాపన్ పల్లి నరసింహులు ,మండల ఉపాధ్యక్షులు వలిగొండ దేవేందర్ ముదిరాజ్ స్థానికులు బోయిని బాలరాజు ,ముదిరాజ్ ,బోయిన్ లాలప్ప ముదిరాజ్ ,మాజీ సర్పంచ్ ఎస్ నారాయణ ,షాపల్లి శ్రీకాంత్ ,షాపల్లి పెరుమల్లు ,వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**గద్వాల సూర్య న్యూస్:** వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సందర్శించారు. స్టేషన్ ఆవరణ, రికార్డులు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫార్మ్ టర్న్ ఔట్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ స్టేషన్ పరిధిలో ఉన్న జాతీయ రహదారి-44 రోడ్డు లో ప్రమాదాలు నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి, రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నిద్రించే డ్రైవర్లకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని సూచించారు. రోడ్ సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరపాలని, సైబర్ నేరాల నివారణకు కమ్యూనిటీ పోలిసింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో అదనపు ఎస్పీ కె.శంకర్, డీఎస్పీ మొగిలయ్య, సీఐ రవిబాబు పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడిని నిరసిస్తూ పేటలో కోర్టు వీధుల బహిష్కరణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నిర్మల్ జిల్లా కోర్టులో న్యాయవాది పై కానిస్టేబుల్ దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ కోర్టులో న్యాయవాది అశోక్ పై కానిస్టేబుల్ దాడి చేయడమే కాకుండా కారును ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.న్యాయవాది పై దాడి చేసిన కానిస్టేబుల్ ను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామా జీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,సీనియర్ న్యాయవాదులు రఘువీర్ యాదవ్, నారాయణ, సీతారామారావు, సతీష్, ఆకుల బాలప్ప, ప్రవీణ్ నామాజి, మజీద్ ఇతర న్యాయవాదులు

## రాజ్యాంగ సవరణ బిల్లు లో
### జే.పిసి మెంబర్ గా ఎంపీ అరుణమ్మ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025 జాయింట్ పార్లమెంటరి కమిటీ సభ్యురాలిగా మహబూబ్ నగర్ ఎంపీ డి కే.అరుణమ్మ నియమితులయ్యారు. మరోసారి పాలమూరు ఎంపీకి కేంద్రం కీలక బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం అప్పగించింది.ఈ జాయింట్ పార్లమెంటరీ కమిటీ తీవ్రమైన నేరారోపణలుఎదుర్కొంటున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు సహా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ మంత్రులను 30 రోజుల నిర్బంధం ఉన్నచో ఆ పదవుల నుండి తొలగించే నిబంధనలను ఈ బిల్లులు ప్రతిపాదిస్తున్నది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2025,యూనియన్ టెర్రిటరీస్ (సవరణ) బిల్లు 2025 వంటి మూడు కీలక బిల్లులను పరిశీలించనుంది.అంతకుముందు (వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు) 2024 పై జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యురాలిగా ఎన్నికైన ఆ బిల్ పాస్ అవడంలో కూడా జే.పిసి సభ్యురాలిగా అరుణమ్మ కీలక పాత్ర పోషించారు.జేపిసి మెంబర్ గా పాలమూరు ఎంపి అరుణమ్మకు కేంద్రం ఇంతటి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తనను జెపిసి మెంబర్ గా నియమించిన కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్రమోడీ కి ఎంపి.డికె అరుణ కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్....



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రంలో పాఠశాలలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాగ్య లక్ష్మారెడ్డి. గురువారం రోజు పెదకడుమూరు, కొత్తపల్లి, ఎల్లంపల్లి గ్రామాలలో స్కూళ్లను సందర్శించడం జరిగింది. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, విద్యార్థులు విద్యను అభ్యసించి మంచి సామర్థ్యం సాధించాలని ఉపాధ్యాయులకు కోరారు. మధ్యాహ్నం భోజనం లో ఎలాంటి లోపాలు జరగకుండా, పరిశుభ్రమైన భోజనం ను వడ్డించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాగ్య లక్ష్మారెడ్డి తెలియజేశారు. సి ఆర్ పి నర్సింలు, హెచ్ఎం రాఘవరెడ్డి, మణెమ్మ, బాల్చెడ్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, ప్రదీప్, రమేష్ గౌడ్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నిర్దేశించిన లక్ష్యాలను నెలాఖరు నాటికి సాధించాలని, ప్రతి మండలంలో లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్త్రీ నిధి రివ్యూ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో స్వయం సహాయక సంఘాలపై అప్పు నిలువ 74.5 కోట్లు ఉండగా 9 కోట్ల 76 లక్షలు బకాయిలు ఉన్నాయని నవంబర్ నెల చివరి వరకు బకాయి మొత్తం వసూలు చేసి జిల్లా రికవరీ 90 శాతానికి పెంచాలని ఏ పీఎం, సీసీ లను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 40 కోట్లు రుణాలు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 22.68 కోట్లు పంపిణీ చేశారనీ , మిగతా మొత్తాన్ని తొందరగా పూర్తి చేయాలన్నారు. లోన్ బీమా, ప్రమాద బీమా క్లైమ్ లను వారం రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, డి ఆర్ డి ఓ మొగులప్ప, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, డీ పీ వో సుధాకర్ రెడ్డి, స్త్రీ నిధి జిల్లా రీజినల్ మేనేజర్ తిరుపతయ్య, డిపిఎంలు, ఏ పీ ఎం లు, సీసీలు పాల్గొన్నారు.

## నేడు నారాయణపేట జిల్లాలో సమాచార కమిషనర్ల పర్యటన : కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో ఈ నెల 14న సమాచార కమిషనర్లు పర్యటిస్తునట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం - 2005 కు సంబంధించిన పెండింగ్ అప్పీళ్ల పరిశీలన చేస్తారని అన్నారు.జిల్లాకు ఈ నెల 14న శుక్రవారం జిల్లాకు ముగ్గురు రాష్ట్ర సమాచార కమిషనర్లు విచ్చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా సమాచార కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ల పోస్టులు ఖాళీ ఉండటంతో సమాచార హక్కు చట్టం - 2005 ద్వారా దరఖాస్తులు చేసుకున్న అప్పీళ్లు అనేకం పెండింగ్ లో ఉండిపోయాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక సమాచార కమిషనర్లను నియమించడంతో పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిష్కరించేందుకు మార్గం సుగమం అయిందన్నారు. ఇందులో భాగంగానే స్టేట్ చీఫ్ సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, సమాచార కమిషనర్ - 1 పి.వీ. శ్రీనివాసరావు, సమాచార కమిషనర్ - 2 మౌసినా పర్వీన్ జిల్లాలో పర్యటించి సమాచార హక్కు చట్టం 2005 ద్వారా పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిష్కరించనున్నారు. సమాచార కమిషనర్లు నారాయణపేట జిల్లాకు చేరుకొని ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని పౌర సమాచార అధికారులు, అప్పీలేట్ అధికారులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తారు. అనంతరం పెండింగ్ అప్పీళ్లపై సమీక్ష నిర్వహిస్తారు. నారాయణ పేట జిల్లాకు సంబంధించిన పెండింగ్ అప్పీళ్లను పరిశీలించి పరిష్కరిస్తారని తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు సమాచార హక్కు చట్టం కు సంబంధించిన తమ ఫిర్యాదులు ఉంటే కమిషనర్ల ముందు హాజరై తమ ఫిర్యాదులు పరిష్కరించుకో వచ్చని కలెక్టర్ తెలియ జేశారు.

## ఎల్. ఆర్. ఎస డబ్బులు చెల్లించిన సభ్యుల ప్రొసీడింగ్స్ ను వెంటనే విడుదల చేయాలి.

### - బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్.



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన సభ్యుల ప్రొసిడింగ్లను వెంటనే విడుదల చేయాలని బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్సర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడం ద్వారా చాలామంది సభ్యులు రెగ్యులరైజ్ కొరకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించారు. కానీ ఇప్పటివరకు చాలామందికి ప్రొసీడింగ్స్ అందలేదు. ఎల్ వన్ ఎల్ టు,ఎల్ త్రీ క్లియరెన్స్ కొరకు సభ్యులు రెవెన్యూ, ఇరిగేషన్ మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు తప్ప వారి సమస్యలు వినే నాధులే లేరు, సభ్యులు కార్యాలయాలకు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న సిబ్బంది గ్రౌండ్ వర్క్ వెళ్లారు లేదా శాసనసభ్యుల మీటింగ్ ఉంది లేదా కలెక్టర్ మీటింగ్ కి వెళ్లారు అని సమాధానాలు చెప్తున్నారు. ఇదే అదనుగా భావించి రాష్ట్రంలో కొందరు అధికారులు సిబ్బంది చేతికి అందినంత డబ్బులు దండుకొని మీ పని అయిపోతుంది అని చెబుతున్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లాలు. కాబట్టి ప్రభుత్వంపై అధికారులు ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీం క్రింద డబ్బులు చెల్లించిన సభ్యుల స్పెషల్ డ్రైవ్ ద్వారా త్వరితగతిన ప్రొసీడింగ్స్ క్లియరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ కోర్ కమిటీ సభ్యులు భాను ప్రతాప్ , భాస్కర్ రెడ్డి , కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి , శివ శంకర్ , రవీందర్ , వెంకటయ్య , బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### - రెవిన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి: ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. ఖరీఫ్ 2025%-%26 వరి ధాన్యం కొనుగోళ్లపై గురువారం కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి డి.ఆర్.డి. ఏ ఏ.పి. ఎం లు ,సి.సి.లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం మన జిల్లాలో మొత్తం 190 పిపిసి ల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పిపిసిల ప్రధాన ఉద్దేశ్యం రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం కనిపిస్తే, సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, మానిటరింగ్ అధికారులు పై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు తీసుకురాగానే, వారి వివరాలు వెంటనే ఓ.పి.ఎం.ఎస్ వ్యవస్థలో నమోదు చేయాలని ఈ సమాచారం ముఖ్యమంత్రి డ్యాష్‌బోర్డ్‌లో ప్రత్యక్షంగా కనిపిస్తుందని తెలిపారు. తేమ శాతం 17% లోపు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు మరియు పంపించాలని, అలాగే ధాన్యానికి సంబంధించిన కొనుగోలు పత్రాన్ని సంబంధిత రైతుకు ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు స్వయంగా మిల్లులకు వెళ్లరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఆ రోజున కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను అదే రోజున ఓ.పి.లో నమోదు చేసి, బిల్లులను పౌర సరఫరాల సంస్థ డి.ఎం కార్యాలయానికి పంపితే, రైతుల కు మద్దతు ధర చెల్లింపులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ లు ఎవరైనా మోసం లేదా అవకతవకలకు పాల్పడితే, వారిని సస్పెండ్ చేయడమే కాకుండా ఆ కేంద్రాలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం నుండి జిల్లాలో ఇప్పటివరకు 347.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా కేంద్రాలలో వచ్చే 2-3 రోజుల్లో కొనుగోళ్ళు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోలు సమయంలో తలెత్తే అవరోధాలు, ఇబ్బందులను అధిగమిస్తూ, ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సంబంధిత ఇతర సమస్యలు ఉంటే పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని సూచించారు.సమావేశం లో డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దంతనూరు ప్రాథమిక పాఠశాలకు ఎల్ ఈ డి టీవీ వితరణ చేసిన రామచెంద్రయ్య కుమారులు



మదనాపురం సూర్య: మదనాపురం మండలం దంతనూరు గ్రామం ప్రాథమిక పాఠశాల కు రామచెంద్రయ్య జ్ఞానపకార్థం గా కుమారులు విశ్వనాథం శెట్టి, రఘునాథ్ శెట్టి, జగన్నాథం శెట్టి దంతనూరు గ్రామ ప్రాథమిక పాఠశాల కు ఎల్ ఈ డి టీవీవితరణ ఇవ్వడం జరిగింది. దాతలుగా ముందుకు వచ్చిన వారికి వారి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజల తరపున, పాఠశాల విద్యార్థుల తరపున, మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల రాంచెంద్రయ్య కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దంతనూరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మొసళ్ళు కలకలం

**రోడ్డుపైకి వచ్చి సంచరిస్తున్న 3 మొసళ్ళు భయాందోళనలో కాలనీవాసులు**

**అటవీ శాఖ అధికారులు స్పందించాలని వేడుకోలు**





**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో మొసళ్ళు కలకలం రేపింది. నిత్యం రోడ్లపైకి రావడంతో అటుగా వెళ్ళే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎస్సీ కాలనీ అంచన ఉన్న కుంటలో గత సంవత్సర క్రితం ఒక మొసలి చొరబడగా ఇప్పుడు దానితోపాటు మరో రెండు మొసళ్ళు తీవ్రంగా సంచరిస్తూ ఒడ్డుకు వస్తుండడంతో అటుగా వెళ్ళే ప్రజలు కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. గ్రామం పక్కనే కృష్ణా నది ఉండడంతో మొసళ్ళు, మరియు అనేక విష సర్పాలు వస్తున్నాయి.ముఖ్యంగా పిల్లలు,మహిళలు,పురుషులు బహిర్భూమికి వెళ్ళే దారిలో మొసళ్ళు సంచరిస్తుండడంతో తీవ్ర కలకలం రేపింది. 6 అడుగులకు పైగా ఉన్న మొసలి చేపను పట్టిన దృశ్యాలు అందరినీ తీవ్ర భయాందోళనకు గురి చేసింది. వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## స్లాబ్ ను బుక్ చేసుకోండి... పత్తి అమ్ముకునే రైతుల కోసం...

**ఉండవెల్లి సూర్య న్యూస్ :** పత్తి పంట సాగు చేసిన రైతులు పత్తిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సీసీఐ భారత కాటన్ సమస్త ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నట్లు అట్టి కొనుగోలు చేయుటకు స్లాబ్ బుక్ చేసుకున్న రైతుల మాత్రమే అధికారులు కొనుగోలు చేస్తారని అలంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఎల్ల స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు శుక్రవారం స్లాబ్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉన్నట్లు సీసీ ఐ అధికారులు వెల్లడించినట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ లింకుతో ఉండి ఫోను లింకు కలిగి ఉండాలని వారు తెలిపారు. రైతులు పత్తి తెచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను తేమ శాతం పరిశీలించిన అనంతరం ప్రభుత్వ ఏర్పాటు చేసిన గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని వారి పేర్కొన్నారు. మార్కెట్ సిబ్బంది అధికారులు సమన్వయంతో పత్తి కొనుగోలు చేపడుతున్నట్లు వారు వెల్లడించారు.

## చదువుల పండుగలో విద్యార్థుల ప్రతిభ



**కృష్ణ సూర్య న్యూస్ :** చదువుల పండుగ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని హై స్కూల్ లో నిర్వహించిన బీ తెలుగు, ఇంగ్లీష్ చదవడం, క్విజ్ పోటీలో కున్సి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. యుపీఎస్ స్థాయిలో జరిగిన నాలుగు ఈవెంట్లలోను మొదటి బహుమతులు కైవసం చేసుకోవడంతో పాటు 11 మంది విద్యార్థులు ఆయా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారని ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్ పేర్కొన్నారు. ఆనంతరం వీరు జిల్లా స్థాయి కి ఎంపికై త్వరలో జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. దింతో పోటిలో గెలుపొందిన విద్యార్థులను గురువారం పాఠశాల బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని గ్రామస్తులు , ఉపాధ్యాయు బృందం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్, పాఠశాల చైర్మన్ దీప, ఉపాధ్యాయుల బృందం, పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి,జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని

**రేవల్లి సూర్య న్యూస్ :** జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని రేవల్లి మండలంలో పాఠశాలల్ని గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని రేవల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, పీఎస్ రేవల్లి పాఠశాలలను, రేవల్లి కేజీబీవీ పాఠశాల ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అయన ను కేజీబీవీ సిబ్బంది సన్మానం చేయడం జరిగింది. అనంతరం అయన రేవల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల లో మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోనే రేవల్లి మండలం హాజరు విషయంలో, మిగతా విషయాలలో, ఆన్లైన్లో కూడా జిల్లాలో ఉత్తమ స్థానంలో ఉన్నదని చెప్పారు. అదేవిధంగా త్వరలో అన్ని పాఠశాలలో మధ్యాహ్నం భోజనము పథకం వంటలు ఏల్ పి జి సిలిండర్లపై చేయాలని సూచించరు . పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల సిబ్బంది కి తెలిపారు. ఈ విద్య సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ఉదయము సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహించి మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షలలో అత్యున్నత స్థానము రావాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అదేవిధంగా పాఠశాల లో తరగతి గధులకు వెళ్లి పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు తాగు సూచనలు చేస్తూ వారికీ ఎమన్నా సమస్యలున్నయ్య తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థుల తో మాట్లాడుతూ వారికీ పరీక్షలు మొదలవుటానికి ఇంకా 125 రోజులు ఉన్నాయి, కావున మీరందరూ అన్ని సబ్జెక్టులు మంచిగా





చదివి 100% రిజల్ట్ కావాలి రావాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఓ మహానంది, సీఎమ్ఓ ప్రతాపరెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, సి ఆర్ పి రమేష్ పాల్గొనడం జరిగినది.

## వృద్ధులు జీవించేందుకు ప్రభుత్వం కార్యక్రమాలు:జిల్లా సంక్షేమ అధికారిణి.సుధారాణి

**సూర్య, వనపర్తి ప్రతినిధి :**వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని జిల్లా సంక్షేమ అధికారిని కే సుధారాణి అని అన్నారు.గురువారం మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో "వృద్ధుల హక్కులపై అవగాహన సదస్సు" నిర్వహించారు.జిల్లా సంక్షేమ అధికారి కే. సుధారాణి మాట్లాడుతూ వృద్ధుల హక్కులు, పోషణ, రక్షణ, ఆరోగ్యం మరియు కనీస అవసరాల గురించి వివరంగా వివరిస్తూ, వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు.అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 15న పాలిటెక్నిక్ కాలేజీ నుండి బాలుర కాలేజీ, వనపర్తి వరకు హక్కుల అవగాహన ర్యాలీ నిర్వహిస్తారన్నారు. నవంబర్ 17న జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన వృద్ధుల హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు జరుగుతుందని చెప్పారు. నవంబర్ 18న ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో గ్రామ వృద్ధుల హక్కుల



చట్టంపై అవగాహన సదస్సులు, నవంబర్ 19న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు ఎం.ఏ. సత్తార్, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, చిన్నమ్మ థామస్, సిడిపిఓలు లక్ష్మమ్మ, అజీరా బేగం, బాలేశ్వరి, సూపర్వైజర్లు మరియు జిల్లా వ్యాప్తంగా వృద్ధులు పాల్గొన్నారు.

## ఐజ లో మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- అయిజ, మల్దకల్, గట్టు రైతులు సద్వినియోగం చేసుకోండి : పీఏసీఎస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి**

**ఐజ సూర్య న్యూస్ :** మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో అయిజ సింగిల్ విండో ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రైతులను ఆదుకునే ఉద్దేశంతో, శుక్రవారం నాడు అయిజ పట్టణంలోని మార్కెట్ యార్డ్ (గంజ్)లో ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొక్కజొన్న పంటను క్వింటాలుకు? 2,400/- కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకురావలసిన పత్రాలు: పట్టాదారు పాసుబుక్కు (జిరాక్స్ కాపీ) , బ్యాంకు పాస్ బుక్కు (జిరాక్స్ కాపీ), ఆధార్ కార్డు (జిరాక్స్ కాపీ) , వ్యవసాయ అధికారి పంట సాగు ధ్రువీకరణ పత్రం , రైతులు తప్పనిసరిగా పైన పేర్కొన్న పత్రాలను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కొనుగోలు కేంద్రం సేవలను అయిజ, మల్దకల్, గట్టు మండలాల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు తమ మొక్కజొన్నను కొనుగోలు కేంద్రానికి తెచ్చే ముందు బాగా ఆరబెట్టి, చెత్తాచెదారం లేకుండా నాణ్యమైన పంటను తీసుకురావాలని సూచించారు.ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్పలను ఆహ్వానించినట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి వివరించారు.

## మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తాం :

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ నగరంలోని పాత తోట వద్ద ప్రమాదవశాత్తు మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని స్థానికఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి చేరుకుని, సంఘటన జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పాతతోట ప్రాంతంలో పురాతన భవనం ఒకటి తొలగించే ప్రయత్నం లో జరిగిన ప్రమాదం వలన ఒక్కసారిగా భవనం నేలమట్టం కావడంతో భవనం క్రింద పనిచేసే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిధిలాల కింద చిక్కుకొని మరణించారని ఆయన తెలిపారు. భవన యజమాని లక్ష్మణ్ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండానే పాత భవనాన్ని తొలగించే ప్రయత్నం చేశారని ఆయన చెప్పారు . రాజు అనే గుమాస్తా చెప్పిన వివరాల ప్రకారం ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిధిలాల కింద ఉండిపోయారని తెలిసిందన్నారు. పాత భవనం ఓనర్ లక్ష్మణ్ భద్రతా చర్యలు తీసుకొని ఉంటే ప్రాణనష్టం జరిగేది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే మున్సిపల్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించేందుకు ప్రయత్నాలు చేశారని, దురదృష్టవశాత్తు ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు మరణించడం బాధాకరం అని అన్నారు. ఓనర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. మృతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. పాత భవనాలు తొలగించాలంటే ముందుగా నోటీసులు జారీ చేసి, భద్రతా చర్యలు తీసుకొని తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆయన ఆదేశించారు. నగరంలోని ప్రజలు కూడా టెక్నికల్ గైడెన్స్ తీసుకుని, పాత భవనాలను తొలగించి కొత్త భవనాలను నిర్మించుకోవాలని, ఆయన ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే తో పాటు టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.





## గోడ కూలి ఇద్దరు కూలీల మృతి

### - సంఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గురువారం పాత బస్టాండ్ వద్ద పాత తోట మొండి గేరీ కూర గాయల మార్కెట్ సమీపంలో పురాతన భవనం రిపేర్ పనులు చేస్తూ గోడ కూలి ఇద్దరు కూలీలు మృతిచెందారు. విషయం తెలుసుకున్న తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంఘటన స్థలంను పరిశీలించి సహాయక చర్యలపై అధికాగులకు ఆదేశాలు జారీ చేసి మున్సిపల్ కమిషనర్ ను పర్యవేక్షించాలని ఆదేశించారు.పోలీస్, నగర పాలక సంస్థ,అగ్నిమాపక శాఖలు సంఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టి శిథిలాల నుండి ఇద్దరి మృత దేహాలు వెలికి తీశారు.అదనపు ఎస్.పి.రత్నం, డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**గోపాలపేట సూర్య :** గోపాలపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎమ్ రంగస్వామి ఫిజికల్ టీచర్ సురేందర్ రెడ్డి తెలిపారు ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు నల్లగొండ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి అండర్ 17 ఎస్జీఎఫ్ ఫుట్బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నలుగురు విద్యార్థులు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ముగ్గురు విద్యార్థులు ఎంపిక ఎంపికైనట్లు తెలిపారు ఈ నెల 9వ తేదీన వనపర్తి లో జరిగిన ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి న విద్యార్థులు ప్రశాంత్ ఓంకార్ బాబు నాయక్ ఆదిత్య శైలజ మాధవి స్వరూప ఎంపికయ్యారని వీరిని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు

## విద్యార్థుల ఖాతాల్లోకే స్కాలర్షిప్ జమ

### అక్షరం తప్పున్న అర్హులు కాదు-డి డి ఎస్సీ అధికారి సునీత



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం ఫార్మసీ ఆడిటోరియంలో పాలమూరు విశ్వవిద్యాలయంలో చదువుతున్న అన్ని కోర్సుల ఎస్సీ విద్యార్థినీ ,విద్యార్థుల స్కాలర్షిప్లు ఈ సంవత్సరము నుంచి విద్యార్థిని విద్యార్థుల యొక్క అకౌంట్లోనే జమ చేయడం జరుగుతుందని డిప్యూటీ డైరెక్టర్ ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ 60 మరియు 40% రేషియో ప్రకారంగా స్కాలర్షిప్లు జమ చేయడం జరుగుతుందని తెలిపారు .స్కాలర్షిప్లు టెన్త్ క్లాస్ మెమో, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ అన్నీ ఒకే విధంగా ఉండేలా విద్యార్థిని విద్యార్థులు చూసుకోవాలని తెలిపారు .ఒక్క లెటర్ చేంజ్ ఉన్న లేదా ఆధార్ కార్డు బ్యాంకు లింకేజీ లేకున్నా విద్యార్థుల యొక్క స్కాలర్షిప్లు అకౌంట్లో జమ కావని తెలిపారు. డైరెక్ట్ బెన్ ఫిషరీ ట్రాన్స్ఫర్ ప్రత్యక్ష నగదు బదిలీ సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ ఎం ఓ యు కుదుర్చుకోవడం జరిగింది .దీని ప్రకారమే యొక్క స్కాలర్షిప్లు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ నాగం కుమారస్వామి, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికాంత్, ఎస్సీ వెల్ఫేర్ వార్డెన్ కృష్ణమోహన్ పాలమూరు విశ్వవిద్యాలయంలో చదువుతున్నటువంటి ఎస్సీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉమామహేశ్వర నిత్య అన్నదానానికి నెల్లూరు వాసి విరాళం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని గురువారం నెల్లూరు జిల్లా సామర్లకోట వాస్తవ్యులు దన్నిన సూర్యారావు, పశులమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు భాస్కరరావు కోడలు వరలక్ష్మీ దంపతులు ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర దేవస్థానంలో జరిగే నిత్యాన్నదానానికి తమ వంతుగా 25,116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు, దాతల దంపతులను శాలువా కప్పి సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పత్తి కొనుగోళ్ల ప్రక్రియ డిలే పై కలెక్టర్ ఆగ్రహం

- పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి
- పత్తి కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్త చర్యలు
- రైతులను ఇబ్బందులు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం,
- పత్తి రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదు
- జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అండగా ఉంటాం
- రాష్ట్ర ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి పత్తి రైతుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేసిన కలెక్టర్
- జిల్లాలో పత్తి కొనుగోళ్లలో జాప్యం జరుగుతున్నదన్న అంశంపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



**తెలకపల్లి సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం చిన్న ముద్దునూరు గ్రామం వినాయక కాటన్ మిల్ వద్ద సిసిఐ (Cotton Corporation of India) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించారు. సీసీఐ కేంద్రాన్ని సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియ, ట్యాబ్ ఎంట్రీ, గేట్ ఎంట్రీ పాస్, పంట నమోదు ప్రక్రియను స్లాట్ బుకింగ్ తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమస్యలను సానుకూలంగా స్పందించేలా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చలిమంచు దృష్టా తేమశాతంలో కొంతమేర వెసులుబాటు ఇవ్వాలని, అకాల వర్షాల కారణంగా కొంత పత్తి పంట దెబ్బతిన్నందున గిట్టుబాటు ధ కల్పించాలని, సెంటర్లో కొనుగోళ్ల సమయం పెంచాలని, తెచ్చుకున్న పంటను ఆదేరోజు కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్ను కోరారు. దీని కలెక్టర్ సానుకూలంగా స్పందించి సీసీఐ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం స్లాట్ బుకింగ్ జరిగిందో అదే రోజు కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలను పారదర్శకంగా నిర్వహించాలని అవసరమైతే అదనంగా సిబ్బందిని లాప్టాప్ లను వినియోగించి సాయంత్రం 6 గంటల్లోగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత సీసీఐ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడాల్సిన అవసరం లేదు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో రైతులకు అండగా ఉంటుంది, అని అన్నారు. పత్తి కొనుగోళ్లలో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినా, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతోందో అధికారులు వివరించగా, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిసిఐ అధికారులు మరియు మార్కెట్ కమిటీ సిబ్బందికి సమయానికి కొనుగోళ్లు జరగాలన్నది జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. రైతులు తమ పత్తిని కచ్చితంగా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర (%మీన్రా%) పొందాలని సూచించారు. 2025-26 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,110/-గా నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. పత్తిలో తేమ శాతం 8 నుండి 12% మధ్య ఉండాలి. ప్రతి 1% తేమ పెరిగినప్పుడు, ధర కూడా 1% తగ్గుతుందని ఆయన వివరించారు. 12% కంటే ఎక్కువ తేమ శాతం ఉన్న పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని రైతులు గుర్తుంచుకోవాలని సూచించారు. అందుకే రైతులు తమ పత్తిని ఇంటి దగ్గరే బాగా ఆరబెట్టి, సరైన తేమ శాతం కలిగిన పత్తిని విక్రయించాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఈసారి "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులు ముందుగానే యాప్లో జిన్నింగ్ మిల్లును ఎంపిక చేసుకుని, తగిన తేదీకి స్లాట్ బుక్ చేసుకోవాలి. బుకింగ్ చేసిన తేదీకి సరైన తేమ శాతం కలిగిన పత్తిని తీసుకువచ్చి విక్రయిస్తే, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతులు జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సులభంగా పత్తిని విక్రయించగలరని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ, సీసీఐ అధికారి దీపక్, పవన్, తదితరులు ఉన్నారు.

## గ్రామస్తుల ఫిర్యాదుతో కదిలిన అధికారులుං దుందుభి వాగులో జాయింట్ కలెక్టర్, ఎమ్మార్వో పరిశీలన



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామంలోని దుందుభి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారంటూ గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జాయింట్ కలెక్టర్ పి. అమరేందర్ మరియు ఎమ్మార్వో అద్దంకి సునీత దుందుభి వాగును సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఇకపై ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తుల ఫిర్యాదులు పరిగణనలోకి తీసుకుని అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని వారు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులకు తమ సమస్యలను వివరించారు. అక్రమ ఇసుక రవాణా వల్ల భారీ వాహనాలతో ఇసుకను తరలించడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని మరియు భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని జాయింట్ కలెక్టర్ కు విన్నపించారు. అధికారులు ఇకపై ఇలాంటి అక్రమాలకు అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అద్దంకి సునీత ఆర్ ఐ రామకృష్ణ, జిపిఓ రాము పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహా పడిపూజ మహోత్సవం

### - దైవచింతలతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, సూర్య న్యూస్:** దైవచింతలతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి దైవభక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజోత్సవం అంగరంగ వైభవంగా లింగాల లోని అభినవ వీరమణికంఠ ఆలయంలో గురువారం నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన రమణ గురుస్వామి మహా పడిపూజ జరిపించగా పెంట్లవెల్లి కి చెందిన రామచంద్రయ్య గురుస్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప, శరణంశరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈమహాపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప, హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. పదునెట్టాంబడి ముందు అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి సాంప్రదాయ రీతిలో సంప్రదాయరీతిలో పూజలను రమణ గురుస్వామి స్వాములచే చేయించారు. అదేవిధంగా భస్మం, పసుపు,కుంకుమ పండ్లు,పూలు, పంచామృతాలతో అభిషేకం చేశారు. పదునెట్టాంబడి మీద దీపాలను మాకం వినయ్ ముట్టించగా, నైవేద్యంను, భక్తులకు అన్న ప్రసాదాన్ని మాకం ప్రదీప్, బొమ్ము రాజు లు భక్తులకు అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు మంచిని ఆస్వాదించి చెడును వదిలి శాంతి సన్మార్గం వైపు పయనించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతని అలవర్చుకోవాలని సూచించారు.భక్తి భావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు. అయ్యప్ప ఆలయ అభివృద్ధికి అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో పాటు, మాజీ జెడ్పిటిసి మాకం తిరుపతయ్య,ఆలయ స్థలదాతలు సత్యనారాయణ సింగ్, రాంనారాయణ సింగ్, రామచంద్రయ్య గురుస్వామి లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. భక్తులు పదినట్టెంబడి తో పాటు గర్భగుడిలోని అభినవ వీర మణికంఠ మూల విరాట్, ఇతర దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను,అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## విద్యార్థులకు రెండవసారి ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని యూపీఎస్ తాడూరు, కేజీబీవీ ఉప్పునుంతల పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హాజరు, పాఠశాల నిర్వహణ, బోధనా విధానాలను పరిశీలించారు. విద్యార్థులలో చదువుపై ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులకు రెండవసారి ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థుల చదువులో సక్రమమైన ప్రగతి సాధించాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు పరచాలి.

### కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. నరేందర్ రెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** న్యాయ వాదులపై దాడి చేయడం హేయమైన చర్య అని, న్యాయవాదులకు రక్ష చట్టం అమలు చేయాలని కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె, నరేందర్ రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో బలవంతంగా కారును స్వాధీనం చేసుకుని అనిల్ కుమార్ న్యాయవాదిపై దాడి చేయడం పట్ల కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో బహిరంగంగా న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గం చర్యని పేర్కొన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేసి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు, దాడి చేసిన వారిని అరెస్టు చేసి మరొక్కసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు, కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మణ్ రాజ్, రాంగోపాల్, బి, మల్లేష్, నాగరాజు, ఎగిరిశెట్టి మల్లేష్, శ్రీను, ప్రశాంత్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## హేమర్ త్రో లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్దకొత్తపల్లి కళాశాల విద్యార్థిని గాయత్రి.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా విభాగం మరో గర్వకారణం సృష్టించింది. ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని పి. గాయత్రి హేమర్ త్రో విభాగంలో జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, రాబోయే స్టేట్ సెలక్షన్ పోటీలకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు తెలిపారు. నవంబర్ 14న హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో జరగనున్న స్టేట్ మీట్‌లో గాయత్రి పాల్గొననుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన గాయత్రికి ఘన సన్మానం నిర్వహించారు. శాలువాతో సత్కరించి సర్టిఫికెట్ గోల్డ్ మెడల్ బహుకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ప్రభుత్వ జూనియర్ కళాశాల నయాబజార్ ఖమ్మం రిటైర్డ్ ప్రిన్సిపాల్ కె.ఎస్. రామారావు గాయత్రి ప్రతిభను వాట్సాప్ మెసేజ్ ద్వారా గమనించి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రూ. 5000 ప్రోత్సాహక బహుమతిని ఫోన్ పే ద్వారా పంపించారు. ఆ మొత్తాన్ని కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు, కోచ్ బాలసుబ్రమణ్యం, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో గాయత్రికి అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలవడం నా జీవితంలో మొదటి విజయదశ. ఇప్పుడు స్టేట్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి నేషనల్ స్థాయికి చేరుకోవడమే నా లక్ష్యం అని వెల్లడించింది. కోచ్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గాయత్రి క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకుంది. స్టేట్ మీట్‌లో కూడా గెలిచి జాతీయ స్థాయికి చేరడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపకులు రమేష్, విజయ్, కురుమన్న, రాములు, అల్తాఫ్, రవీందర్ రెడ్డి, శివ శంకర్, శివలీల, సౌజన్య తదితరులు గాయత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రాంగణం అంతా విద్యార్థుల హర్షధ్వనులతో మార్మోగి, గాయత్రి విజయంతో పెద్దకొత్తపల్లి ప్రాంతం గర్వభావంతో నిండిపోయింది. క్రీడలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి చేరుకున్న గాయత్రి విజయగాథ స్థానిక యువతకు స్ఫూర్తిదాయకం అవుతోంది.

# కంటి పొర శస్త్ర చికిత్సతో జీవితాల్లో వెలుగులు

**- నేత్రాలకు వెలుగును ప్రసాదించడం గొప్ప వరం**

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**లింగాల, సూర్య న్యూస్:** కంటి పొర శస్త్ర చికిత్సతో ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న మనిషి అనుషా ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన లింగాలలోని హైస్కూల్ ఆవరణలో ఈ నెల 9 నుంచి ప్రారంభమైన ఉచిత కంటి పొరశస్త్ర చికిత్స శిబిరంలో పరీక్షించిన వారిలో ఆపరేషన్ అవసరాన్ని నిర్ధారించిన వారికి గురువారం చేపట్టిన కంటి ఆపరేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించి వివరాలను నిర్వాహకులు జలంధర్ రెడ్డి సోదరులు రామకృష్ణ రెడ్డి, కంటి వైద్య నిపుణులు అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య నిపుణులతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తన కళ్ళను పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా అమ్రాబాద్ మండలం మాచారంకు చెందిన అండపల్లి జలంధర్ రెడ్డి సామాజిక సేవా దృక్పథంతో అండపల్లి కుటుంబ సభ్యులతో కలిసి మాతృభూమి రుణం తీర్చుకోవడానికి స్వగ్రామంలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం ఆదర్శనీయమని అన్నారు. కన్ను మసకబారతె జీవితం అంధకారం అవుతుందనే ఉద్దేశ్యంతో నిరుపేదల కోసం చెన్నై వారిచే ఖరీదైన కంటి పొర శస్త్ర చికిత్స శిబిరాలను అనుభవజ్ఞులైన కంటి శిబిరాలనునిపుణులచే ఏర్పాటు చేసి నేత్రలకు వెలుగును ప్రసాదించడం పేదలకు గొప్ప వరమని అన్నారు. కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికోసం అచ్చంపేట నియోజకవర్గంలో మాచారం కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికోసం తన నియోజకవర్గంలో మాచారం, అచ్చంపేట, లింగాలలో కంటి పొర శస్త్ర చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. కంటి చూపుతో బాధపడుతున్న వారిని ఆధునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహించి కంటి శుక్లాలు నిర్ధారించిన వారికి శిబిరంలోనే శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ రెండు బస్సులలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు సులభతరంగా ఆపరేషన్లు చేయడం ఎంతో ప్రయోజనకరమని అన్నారు. అందత్వ నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పల్లెవాసుల్లో ఉన్న అపోహలు సందేహాలను తొలగించే విధంగా చైతన్య పరుస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని నిర్వాహకుల లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అండపల్లి రామకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకర నేత్రాలయ కో ఆర్డినేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.

**- అవుట్సోర్సింగ్ సిబ్బందిని విధుల నుంచి తొలగించడం అన్యాయం.**

**- గాయపడ్డ విద్యార్థులకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి.**

**- మంత్రి జూపల్లి బాధిత కుటుంబ సభ్యులను ఇప్పటివరకు పరామర్శించకపోవడం దారుణం.**

**- పుస్తకాలను నేరుగా పాఠశాలకు పంపించి ఉంటే ఈ సంఘటన జరిగేదే కాదు.**

**- ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** నిరుపేద విద్యార్థుల ప్రాణాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వలన మరో విషాదం చోటుచేసుకుంది. పాఠశాల పుస్తకాలు తెచ్చుకునేందుకు వెళ్తున్న విద్యార్థులు ప్రయాణిస్తున్న బొలెరో వాహనం బోల్తా పడి పలువురు తీవ్రంగా గాయపడిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అంటే ఈ ప్రభుత్వానికి చిన్న చూపా? స్థానిక మంత్రి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడంలో చూపుతున్న చురుకుదనం, విద్యార్థుల పట్ల ఎందుకు కనపడటం లేదు? అని ప్రశ్నించారు. ప్రభుత్వం సమయానికి పాఠశాలలకు పుస్తకాలు పంపకపోవడం వలన విద్యార్థులు వాటిని తెచ్చుకునే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. ఈ ఘటనకు డీఈఓ పూర్తి బాధ్యుడు. వెంటనే సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేశారు. మూడు రోజులుగా ఆసుపత్రిలో ఉన్న విద్యార్థులను జిల్లా మంత్రి, కలెక్టర్ పరామర్శించకపోవడం దారుణం. విద్యార్థుల చేతులు విరిగి, ఒక బాలుడు తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. అయినా అధికారులు బాధ్యత తీసుకోవడం లేదు. బదులుగా కాంట్రాక్ట్ ఉద్యోగులను టర్మినేట్ చేస్తూ తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు అని మండిపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. గాయపడిన ప్రతి విద్యార్థికి కనీసం రూ. 5 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం తరపున అందజేయాలి అని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రాణాలు కూడా విలువైనవే. వారికి రక్షణ, గౌరవం ఇవ్వడం ప్రభుత్వ ధర్మం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, కొత్తపేట సహకార సంఘం అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు చంద్రకల్ రామేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి.

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు.**




**అచ్చంపేట సూర్య న్యూస్ :** కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. సిఐటియు అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీ భవనంలో నిర్వహించిన మండలం మహాసభలో గురువారం ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం పాటు కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న 29 లేబర్, కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చి అమలు చేయడానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు తీవ్రంగా వ్యతిరేకించారు. తెచ్చిన నాలుగు లేబర్ కోర్సును రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు ఉద్ధరించింది ఏమీ లేదని కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ ఉన్న పరిశ్రమలను మూతవేస్తూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్మికులను నిరాశ్రయులుగా చేస్తుందని, ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఒలంపిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యమత్యం తోటి పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఒకపక్క భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కుతంత్రాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేయటం లేదని పెరుగుతున్న ధరల కలిగినంగా కనీస వేతన చట్టాన్ని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులచే కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికులచే వ్యక్తి చాకిరి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి 8 గంటల పని దినాన్ని సాధించుకుంటే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 12 గంటలు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమని 12 గంటలు పని దినం ఉంటే కార్మికులు వారి కుటుంబానికి ద్వేషించే టైము కూడా ఉండదని పని గంటల రద్దయ్యే వరకు కార్మికులు ఐక్యమత్యంతో పోరాటం చేయాలని అన్నారు. ప్రభుత్వము అనేక రంగాల్లో పని చేస్తున్నటువంటి కార్మికులకు నెలనెలకు జీతాలు ఇవ్వక వాళ్ళ కుటుంబాలు గడవక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఇస్తున్న వేతనాలు ప్రతి నెల ఒకటో తారీఖున చెల్లించేటట్లుగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శంకర్ నాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశా నాయక్, సీనియర్ నాయకులు శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ, కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు వేమయ్యా, వెంకటేశు, వెంకటయ్య, అలివేల, జ్యోతి, సైదమ్మ, శివలీల, రేనయ్య, లక్ష్మయ్య, ఉన్నారు.

## నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యా%శీ%డ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. మాగనూర్ మండలం గజరాన్ దొడ్డి గ్రామానికి చెందిన రైతు పట్టా భూమిలో దాదాపు 7743 క్యూబిక్ మీటర్ల ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా గురువారం నాటి సమావేశంలో ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి గోవింద రాజు మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్ని సరిగ్గా ఉన్నాయని, దరఖాస్తుదారుని పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అయితే టీజీఎండీసి ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని, ఎన్ని రోజుల సమయం పడుతుందని అధికారులతో చర్చించారు. ఇసుక తీసుకొని తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆ ఇసుకను జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకు వినియోగించాలని ఆమె తెలిపారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకవేళ రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తున్నారని ఒక్క ఫోన్ తనకు వచ్చినా.. ఇచ్చిన అనుమతులన్ని రద్దు చేస్తానని, ఇక ముందు ఎలాంటి అనుమతులు ఇవ్వనని కలెక్టర్ తేల్చి చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మైనింగ్ రాయల్టీ అధికారి ప్రతాప్ రెడ్డి, డీ.టీ లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో కొడంగల్ నియోజక వర్గంలోని కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూరు మండలాల్లో పీ ఆర్, అర్ అండ్ బి, పాఠశాలలు, కళాశాలలు, బీటీ రోడ్లు, వసతి గృహాల నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, అలాగే జిల్లా కేంద్రంలోని అప్పక్ పల్లి జిల్లా ఆసుపత్రి పక్కన నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి, ఎం.సీ. హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్) భవన నిర్మాణానికి ఎంత ఇసుక అవసరం అనే విషయమై కలెక్టర్, అదనపు కలెక్టర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను తీసుకున్నారు.

## ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తనిఖీ

**ఉప్పునుంతల, మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల పోలీస్ స్టేషన్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వెంకట్‌రెడ్డి, పోలీసు సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం చేసి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.తదనంతరం ఎస్పీ స్టేషన్‌లోని రికార్డులను, కేసుల పురోగతిని, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలతో మరింత సాన్నిహిత్యంగా ఉండి, ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, ప్రజల నమ్మకాన్ని పెంపొందించేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా క్రమశిక్షణతో పనిచేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు.ఈ సందర్శనలో అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు గుంతలు వెంటనే పూడ్చాలి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రం నుంచి అచ్చంపేట వెళ్లే రహదారి వెంట గ్రామ సమీపంలో రోడ్డు వెంట ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఇటీవల కురిసిన భరీ వర్షాలకు మండల కేంద్రం సమీపంలోని పర్వతాపూర్ క్రాస్ రోడ్డు, సమీప వంతెన వద్ద ఏర్పడిన రోడ్డు గుంతలు అత్యంత ప్రమాదకరంగా మారాయి, ప్రతినిత్యం కర్ణాటక, మహారాష్ట్ర, తెలుగు రాష్ట్రాల భక్తులు ఈ రోడ్డు వెంటా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి రాకపోకలు చేస్తుంటారు, ఈ క్రమంలో వాహనదారులు గుంతల వద్ద ప్రమాదాల బారిన పడుతున్నారు, రోడ్డు గుంతల సమస్యలను సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు, ఫలితంగా ఎంతో మంది ప్రమాదాల బారిన పడుతుండడంతో ఆందోళన వ్యక్తం అవుతుంది, ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే రోడ్డు వెంట ఏర్పడిన ప్రమాదకర గుంతలను పూడ్చి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికర పరిస్థితిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైతన్న సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడంతో పాటు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు, గత ప్రభుత్వం రైతులను ఆగం చేశారని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు, రైతన్నను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, సంజీవ్ యాదవ్, జిల్లెల రాములు, రమాకాంత్ రెడ్డి, ఏవో సురేష్, రైతులు, తదితరులు ఉన్నారు.

## దేదినేనిపల్లిలో విషాదం అనుమానాస్పద గా వ్యక్తి మృతి.

### అనాధగా మెలిగిన కుమారుడు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకున్న అనుమానాస్పద మరణం గ్రామమంతా షాక్‌కు గురిచేసింది. గ్రామానికి చెందిన చుక్క గోవిందు( 35) వ్యవసాయ పొలానికి వెళ్లి అర్ధరాత్రి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందాడు.గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం గోవిందుకు వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. రెండు సంవత్సరాల క్రితం భార్య కుటుంబ సమస్యల కారణంగా వదిలి వెళ్లినట్లు తెలుస్తోంది. అప్పటి నుండి ఒంటరిగా జీవిస్తూ కూలీ పనులు చేసుకునే గోవిందు జీవితం కష్టాల్లో సాగిందని గ్రామస్థులు చెబుతున్నారు. తాజాగా ఆయన మృతి కుటుంబాన్ని, గ్రామాన్ని విషాదంలో ముంచేసింది. చిన్నారి కుమారుడు అనాధగా మిగిలిపోయిన దృశ్యం గ్రామంలో అందరినీ కన్నీళ్లు పెట్టిస్తోంది.మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. మరణానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతూ అనాధగా మిలిగిన బాలుడికి తక్షణ సాయం అందించి, భవిష్యత్తు చీకటిలో మగ్గిపోకుండా చూడాలి అంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు సబ్ సెంటర్ ప్రారంభం



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని అడవి సత్యారం ,కోల్పూర్ గ్రామలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు సబ్ సెంటర్లు ప్రారంభించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అడవి సత్యారంలో రెండు,కోల్పూర్ లో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసిన్నట్లు పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కావున రైతులు వరి ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ప్రసాద్ రావు, ఏఓ సుదర్శన్ గౌడ్,సీఈఓ గోవర్ధన్ రెడ్డి, సెంటర్ ఇంచార్జీ ఆంజనేయులు,ఏఈఓలు రైతులు,ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

### - మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పుట్టపాగ రఘుపతి



**పాలమూరు సూర్య న్యూస్:** న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలని మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిసిసి జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్ పుట్టపాగ రఘుపతి అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం కోరుతూ అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ పాదయాత్ర బృందం గురువారం అడ్డాకుల మండలం చేరుకున్న సందర్భంగా ఆయన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. న్యాయవాదుల రక్షణ కోసం అలంపూర్ నుండి హైదరాబాద్ అసెంబ్లీ వరకు చేపడుతున్న పాద యాత్ర విజయవంతం కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. శీతకాల అసెంబ్లీ సమావేశం లో బిల్లు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. కార్యక్రమంలో హై కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గణేష్, డీ సీసీ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్ గడ్డల రాజేష్, న్యాయవాదులు ఆర్.ఆర్.మణ్యం, నర్సింహ, 0అందే శ్రీనివాస్, అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 16న జిల్లా స్థాయి అస్మిత ఖే లో ఇండియా షూటింగ్ బాల్ పోటీలు



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సి హెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు, గద్వాల జిల్లా షూటింగ్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆదివారం గద్వాల ఇండోర్ స్టేడియం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అస్మిత ఖే లో ఇండియా షూటింగ్ బాల్ ఉమెన్స్ ఓపెన్ టు ఆల్ టోర్నమెంట్, కం సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ బి.గోపాలం తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఐదు జిల్లాలు నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల్, మహబూబ్ నగర్ ఓపెన్ టు ఆల్ ఉమెన్స్ జిల్లా జట్లు ఈనెల 16న ఉదయం 9 గంటలకు గద్వాల జిల్లా సెక్రటరీ మంజునాథ్ కు ఇండోర్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని, పాల్గొను బాలికలు, మహిళలు ఆధార్ కార్డ్, బోనఫైడ్, క్రీడా దుస్తులు ధరించి హాజరుకావాలని బి . గోపాలం తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షూటింగ్ బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన అమ్మాయిలను ఎంపిక చేసి, ఈ నెల చివరి వారంలో రంగారెడ్డి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి అస్మిత ఖే లో ఇండియా ఉమెన్స్ షూటింగ్ బాల్ క్రీడలకు పంపుతామని ఈ ఉమ్మడి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడలను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షుడు, గద్వాల జిల్లా డివోఎస్ఓ కృష్ణుడు ప్రారంభిస్తారని బి.గోపాలం తెలిపారు.ఈకార్యక్రమములోప్రెసిడెంట్ సత్య ఆంజనేయులు,సెక్రటరీ రమేస్ కుమార్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**అమరచింత, మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్ ను గురువారం అమరచింత పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై స్వాతి కథనం ప్రకారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్ గ్రామానికి చెందిన ఓ యజమాని ట్రాక్టర్ ఏ లాంటి అనుమతి లేకుండా ఇసుక వేసుకొని అమరచింత మీదుగా మస్తీపూర్ వైపు తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు అమరచింత ఎస్సై స్వాతి తెలిపారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టు బాటు ధర ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

### వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**వంగూరు సూర్య న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన గురువారం ఐకెపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని నిజామాబాద్ తిప్పారెడ్డిపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రంగాపూర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దీంతోపాటు మహిళలకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వపరంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. క్వింటాలు వడ్లకు 2400 రూపాయలు గిట్టుబాటు ధరను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనసు ను ప్రభుత్వం పరంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. మహిళలు ప్రభుత్వం అందజేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల ద్వారా వచ్చిన డబ్బులనుసద్వినియోగపర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు మహిళలు యువకుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో బ్రహ్మాచారి ఏపీఎం సైదులు సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నర్మద సంబంధిత అధికారులు నాయకులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**కోడేరు, సూర్య న్యూస్ :** పెద్దకొత్తపల్లి మండలంలో పాఠ్యపుస్తకాల పంపిణీలో జరిగిన జడ్పీహెచ్ఎస్ సాతాపూర్ పాఠశాల విద్యార్థులు ఆటో బోల్తా పడిన ఘటనలో సమగ్ర శిక్ష ఉద్యోగులను టర్మినేట్ తో తొలగించడం అన్యాయమని ఆ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు పి నాగేంద్ర అన్నారు. గురువారము మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనం ఆవరణలో సర్వ శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రం మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల పంపిణీలో జరిగిన దురదృష్టవశాత్తు సంఘటనకు ఎమ్మార్సీలను టర్మినేట్ చేయాలన్న ఉత్తర్వులు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వాపస్ తీసుకోవాలని ఆయన అన్నారు. అనేక సంవత్సరాలుగా విద్యాశాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తూ అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న వారిపై అధికారులు తీసుకున్న చర్యలు వెనకకు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి లు మరియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై వీరబాబుకు కాంగ్రెస్ నాయకులు సన్మానం



**చారకొండ, సూర్య న్యూస్ :** మండలం నూతన ఎస్సై వీరబాబును అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్ బుధవారం కలిసి పూలమాల శాలువాతో సన్మానం చేశారు. ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల దృశ్యం మండలంలో అందరూ కలిసి ఉండాలని అన్నారు. ప్రజలు ఆన్లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వీరబాబు అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు పానుగంటి అంజయ్య, అనిశెట్టి నాగేంద్ర మాజీ జెడ్పిటిసిలు నరసింహారెడ్డి, భీముడు నాయక్, జెసిబి వెంకటయ్య, సహదేవ్, సత్తార్,గోరేటి శివ, చింతపల్లి సత్యం,రామకృష్ణ గౌడ్,ఉడుతల కాటమయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ ఆడిటోరియం నిర్మాణానికై ఎం ఎస్ ఎన్ కు విజ్ఞప్తి



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** గురువారము పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మరియు పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు హైదరాబాదులో ఎమ్మెస్ ఎన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ని కలిసి పాలమూరు విశ్వవిద్యాలయంలో మోడ్రన్ ఆడిటోరియం నిర్మించుటకు నిధుల మంజూరు ప్రక్రియ ప్రారంభించవలసిందిగా రెప్రెజెంటేషన్ ఇచ్చారు. డాక్టర్ మన్నె సత్యనారాయణ రెడ్డి స్పందిస్తూ పాలమూరు విశ్వవిద్యాలయం 4వ కాన్వకేషన్ లో ప్రకటించినట్లుగా 12 కోట్లు పాలమూరు విశ్వవిద్యాలయం మోడరన్ ఆడిటోరియం కొరకు త్వరలో ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు తెలిపారు.

## యువకుని దారుణ హత్య



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గుర్తుతెలియని యువకుని దారుణ హత్య మండల పరిధిలోని యన్మన్ గండ్ల గేటు సమీపంలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన సమాచారం మేరకు..యన్మన్ గండ్ల గేటు సమీపంలో దాదాపు 28-30వయసు కలిగిన యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు నిర్మానుష్య ప్రాంతంలో దారుణంగా హత్య చేసి,మృతదేహానికి నిప్పంటించడం జరిగింది.దీంతో మృతదేహం కాలిపోయి ఉండడం వలన అతడిని గుర్తించడం కష్టంగా మారింది.విషయం తెలుసుకున్న ఎస్సై విక్రమ్ సంఘటన స్థలానికి చేరుకొని,మృతదేహాన్ని,పరిసరాలను పరిశీలించడం జరిగింది.ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,పూర్తి వివరాలు తెలియవలసి ఉందని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## జిల్లాను అన్ని పారామీటర్స్ లో ముందు ఉంచాలి
## జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్ :** డాక్టర్. జె. సంధ్యా కిరణమై గద్వాల జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా పదవీ బాధ్యతలు చేపట్టినందున జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారినిని అభినందిస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాను అన్ని పారామీటర్స్లో ముందు ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య అధికారికి సూచించారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న వివిధ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్థిక సంఘం నిధులతో ఆయా కేంద్రాల్లో మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తదితర పనులు సకాలంలో పూర్తి కాకపోవడానికి కారణాలేంటని అడిగారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి డిసెంబర్ 15 లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న పలు అంగన్వాడీ కేంద్రాల భవనాలు కూడా ఫిబ్రవరిలోగా పూర్తి కావాలన్నారు. జిల్లాలోని 69 అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో కూరగాయల సాగుకు పోషణ్ వాటికల నిర్మాణ పనులు కూడా ఈనెల చివరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్దేశిత గడువులోగా కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో పనుల పురోగతిపై తాను తరచు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానన్నారు. ఆయా మండలాల్లో చేపట్టిన పనులను సంబంధిత ఇంజనీర్లు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, జిల్లా సంక్షేమ అధికారిని సునంద, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, పలువురు డిప్యూటీ ఈఈ లు, ఏఈఈ లు, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు తనిఖీలు

**- జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నాకాబంది**

**- ఇద్దరు డీఎస్పీ లు, ఇద్దరు సీఐలు,8 మంది ఎస్సై లు,65 మంది పోలీసు అధికారులు**

**- రాత్రి 10 నుంచి అర్ధరాత్రి 3:30 గంటల వరకు 367 వాహనాలు తనిఖీ**

**- రెండు వరి ధాన్యం లారీలు,ఒక ఇసుక లారీ,200 లీటర్ల డీజిల్ ల స్వాధీనం**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**





**కృష్ణ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా, కర్ణాటక జాతీయ రహదారి 167 సరిహద్దులోని కృష్ణ చెక్పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు. బుధవారం రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 3 గంటల 30 నిమిషాల వరకు ఇద్దరు డీఎస్పీ లు, ఇద్దరు సీఐలు,8 మంది ఎస్సై ల తో పాటు 65 మంది పోలీసు అధికారులతో జాగిలాలతో పాటు 367 వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఇతర రాష్ట్రాల సరిహద్దులు కలిగి ఉండడం వల్ల తెలంగాణలోకి వచ్చే నిషేధించబడిన డ్రగ్స్, గంజాయి , గుట్కా, ఇసుక, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేసినట్లు వివరించారు. అక్రమ వ్యాపారాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు , దొంగతనాల నివారణకు, నిరంతరం తనిఖీలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీసులు రెండు వరి ధాన్యంతో వస్తున్న లారీలు, ఒక ఇసుక లారీ, 200 లీటర్ల డీజిల్ను పట్టుకొని వారి పై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో పహారాను మరింత బలోపేతం చేయాలని, సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అధికారులు 24/7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాలను తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 26న రైతు, కార్మిక సంఘాల ధర్నా




**పాలమూరు సూర్య న్యూస్:** రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేయాలని ఢిల్లీలో జరిగిన సమ్మె ఐదే ళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 26న జిల్లా కేంద్రం లో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ధర్నా సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు ఎన్.కురుమూర్తి, కడియాల మోహన్, ఏ.రాములు తెలిపారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆయా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 2020లో రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాలు ఐక్యంగా 13 నెలల పాటు దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో సమ్మె ఆందోళన చేశారని గుర్తు చేశారు. సుదీర్ఘకాల పోరాటంలో 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి సమ్మెకు మద్దతుగా అన్ని రాష్ట్రాల్లో ధర్నా లు,రాస్తా రోకోలు, బందులు జరిగాయన్నారు. నల్ల చట్టాలను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నామని హామీ ఇచ్చిన కేంద్రం దొంగ చాటున లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను హరించి వేసే కుట్ర పండుతుందన్నారు. 26న జరిగే ధర్నాలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలె జగన్, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కమర్ అలీ కోశాధికారి పోలే చంద్రకాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, గోనెల రాములు, వర్ధ గలన్న, నాయకులు పాల్గొన్నారు.

## ఔట్ ఉద్యోగస్తుల నియామకంలో ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేయాలి

**- తెలంగాణ అల్ మే వా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ డిమాండ్ ..**



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** గత టిఆర్ఎస్ ప్రభుత్వము 204 మైనార్టీ గురుకులాలలో కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ నియామకాల్లో ఏజెన్సీ వ్యవస్థకు తెరదీసి అనేక అక్రమాలకు పాల్పడిందని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వము ఏజెన్సీ రద్దు పర్చి కార్పొరేషన్ ద్వారా నియామకాలు జరపాలని తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం నారాయణపేటలోని మైనార్టీ గురుకుల కళాశాలలో జరిగిన సమావేశములో నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా మహబూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పాపాలను ప్రస్తుత ప్రభుత్వం భరిం చాల్సిన అవసరం లేదని తెలంగాణ మైనార్టీ గురుకులాల టీచింగ్ నియామకలలో ప్రస్తుతం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు నియామక పరీక్షల్లో 20 మార్కులు వెయిటేజీ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పనిచేస్తున్న వారికి జీతాలు కూడా సకాలంలో చెల్లించడం లేదని వారి జీతాలు మొదటి తేదీన చెల్లించేటట్లు ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎండి రషీద్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్, మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వర్ రెడ్డి, సంఘ జిల్లా నాయకులు అబ్దుల్ రెహమాన్ మహమ్మద్ ,అబ్దుల్ అలీమ్ ,ఖదీర్, ఖాజింహుస్సేన్ ,శివకుమార్, పవన్ కుమార్, అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దనీ దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలోని పర్దిపూర్ పెద్ద వడ్డేమాన్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోస పోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని అమ్ముకోవాలని ఆయన తెలిపారు ప్రభుత్వం క్వింటాలకు రూ 2389 మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యాన్ని కి. రూ 500 బోనస్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర మండలానికి చెందిన 17 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రొసీడింగులను ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఇండ్లు మంజూరి చేయలేదు అన్నారు నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడము జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప అప్పంపల్లి ముచ్చింతల సింగల్ విండో చైర్మన్ లు సురేందర్ రెడ్డి ఉమా మహేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి తహసిల్దార్ కే ఎల్లన్న దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వెంకటేష్ రాఘవేందర్ రెడ్డి గూడూరు శేఖర్ భరత్ కుమార్ రెడ్డి జాకీర్ ఐకేపీ ఏపీఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు గోవులను తరలింపు



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ గ్రామం సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం భక్తులు స్వామి వారికి సమర్పించిన 9 గోవులను మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ గోశాలకు తరలించడం జరిగిందని శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి తెలిపారు గోవులను తరలింపు కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు భాస్కరాచారి కమలాకర్ పూజారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అక్బర్ పాషా



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అక్బర్ బాషా తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. రిజిస్టర్స్, స్టాక్ రూమ్ కిచెన్ రూమ్ ఆఫీస్ రూమ్ లివింగ్ రూమ్ చెక్ చేయడమైనది. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ నర్సింలకు తెలియజేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు. భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యత తో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.

## మహిళ అదృశ్యం..కేసు నమోదు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మహిళా అదృశ్యమైన సంఘటన కారూర్ లో చోటు చేసుకుంది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలానికి చెందిన నందిని(25)కి, మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన పరమేష్ తో గత 5సంవత్సరాల క్రితం వివాహం జరగగా, వీరికి ఒక కుమారుడు కలడు. కాగా నందిని యొక్క బంగారు ఆభరణాలను బ్యాంకులో కుదువ పెట్టి పరమేష్ డబ్బులు తీసుకోవడం వలన భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో నందిని ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయింది. ఈ విషయాన్ని నందిని తల్లి మమతకు పరమేష్ సమాచారం ఇవ్వగా, నందిని కుటుంబ సభ్యులు తమబంధువులను, చుట్టుపక్కల తెలిసిన వారిని అడగగా నందిని ఆచూకీ లభించనందున, గురువారం నందిని తల్లి మమత ఇచ్చిన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## జనవరిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు



- అడహక్ కమిటీ కన్వీనర్ గా రాంచందర్
- అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండ్లస్థలాలపై సర్కారుకు వినతులు

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభలను వచ్చే సంవత్సరం జనవరి చివరి వారంలో నిర్వహించాలని సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం(సర్వసభ్య సమావేశం) తీర్మానం చేసింది. మహాసభల నిర్వహణ కోసం సీనియర్ జర్నలిస్ట్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు పి.రాంచందర్ కన్వీనర్ గా నియమించింది. మరో 23 మందితో అడహక్ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాంచందర్ అధ్యక్షతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ, ఉపాధ్యక్షులు జి. మాణిక్ ప్రభు, తాటికొండ కృష్ణ, గుడిగ రఘు, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఎస్కె సలీమ, ఈ చంద్రశేఖర్, బి. జగదీష్, కొప్పు నిరంజన్, బి. దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మణిమాల, విజయ, బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, స్టేట్ కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, హెల్తకార్డుల విషయంలో త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. మామిడి సోమయ్య, బండి విజయ్కుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితూడి బాపూరావు ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాన్ని విస్తృతస్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బహిష్కరణకు గురైన వారికి ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ఎ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. ఏకపక్షంగా సోమయ్య వేసిన జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నట్లు విస్తృత కార్యవర్గం ప్రకటించింది.

## ప్రమాదకరంగా కల్వాట్లు పట్టించుకోని అధికారులు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో లింగాలకు వెళ్లేట ప్రధాన రోడ్డు కల్వర్టు ప్రమాదకరంగా మారినా అధికారులు ఎంతకు పట్టించు కోక పోవడంపై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు, తెలకపల్లి సమీపంలో లింగాల వెళ్లే ప్రధాన రోడ్డుపై కట్ట కాలువ కల్వర్టు రోజు రోజుకి కిందికి దిగబడి పోతూ ప్రమాదకరంగా మారింది, పది ఏళ్ళ క్రితం మరమ్మత్తు చేసిన కల్వర్టుపై గుంత ఏర్పడడంతో నిత్యం ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది కిందపడి గాయాల పాలవుతున్నారు, ఇటీవల అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు లింగాల మీదుగా తెలకపల్లి కి వేగంగా వస్తుండడంతో బస్సు లోని ఇద్దరు మహిళా ప్రయాణికులు ఎగిరిపడి తీవ్ర గాయాలకు గురయ్యారు, బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటనపై బస్సు డ్రైవర్ మీద కేసు నమోదు అయింది, అధికారులు, గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదకర పరిస్థితి నెలకుంది, కల్వర్టు సమస్యను ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు, వాహనాల రద్దీ పెరగడంతో ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతుంది, ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా పోవడంతో వాహనదారులు, పాదచారులు అయో మయంతో ప్రమాదాల బారిన పడుతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఊట్కూర్ ప్రభుత్వ బాలుర పాఠశాలకు పీడీ నియామకం చేయాలని ఏబీవీపీ డిమాండ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) లేక విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోతున్నారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు పిర్యాదు చేస్తూ, విద్యార్థుల శారీరక అభివృద్ధి కోసం పీడీ తక్షణం నియమించాల్సిందిగా కోరారు. విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉంటేనే చదువుల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఏబీవీపీ మండల నాయకుడు అడ్వకేట్ భరత్ తెలిపారు. ప్రస్తుతం స్థానిక పీడీ సాయినాథ్ డీఈఓ కార్యాలయంలో బుక్స్ ఇన్‌చార్జిగా తాత్కాలికంగా విధులు నిర్వర్తిస్తున్నారని, ఆయనను వెంటనే ఊట్కూర్ ప్రభుత్వ పాఠశాలకు తిరిగి బదిలీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

## ఎఫ్ ఎల్ ఎన్ పరిశీలనలో భాగంగా పాఠశాల సందర్శన



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నర్సాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల విద్యా శాఖాధికారి ఎస్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్ ఎల్ ఎన్ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ) పరిశీలనలో భాగంగా ప్రార్థన సమయంలో 1 వ తరగతి చదువుతున్న అన్వేష్ అనే విద్యార్థి ప్రతిజ్ఞ చాలా స్పష్టంగా, ధైర్యంగా చెప్పి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆ విద్యార్థిని అభినందిస్తూ,మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తదనంతరం ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం తయారీ, బియ్యం నాణ్యత తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థుల హాజరు శాతం 100% ఉండాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్యా నాయక్, ఉపాధ్యాయులు హైమవతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## 17న చలో ఢిల్లీ - దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన, - ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కార్తీక్ మాదిగ



**పాలమూరు సూర్య న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ ను అరెస్టు చేయాలని కోరుతూ ఈనెల 17న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో 17న ఢిల్లీ,దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ముందు ఆ సంఘం నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీ.ఆర్.గవాయ్ పై దాడి జరిపిన న్యాయవాది రాకేష్ ను అరెస్ట్ చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, దళితుల ఆత్మగౌరం కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెస్సార్ జిల్లా అధ్యక్షులు, పీ.యు అధ్యక్షులు, కమలాకర్ మాదిగ, మీసాల గణేష్ మాదిగ,యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలు హేయమైనవి



**పాలమూరు సూర్య న్యూస్:** దేశంలో ఉగ్రవాదులు రోజురోజుకు పెచ్చరిల్లుతున్నారని, వారి చర్యలు అత్యంత హేయమైనవని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు అన్నారు. ఢిల్లీ పేలుళ్ళ సంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, ఉగ్రవాదుల చర్యలు ఖండిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ, అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని, కాల్పులకు, పేలుళ్లకు పాల్పడుతూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించడం క్షమించరానిదని, వాటిని వ్యతిరేకిస్తూ, ప్రతిఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, కోటిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

## విజయవంతంగా పి ఆర్ ఓ శిక్షణ పూర్తి చేసిన గద్వాల్ పిఆర్ఓ నవీన్ కు డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**గద్వాల సూర్య న్యూస్ :** హైదరాబాద్‌లోని పెట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ( సిపిటిసి) నందు మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పోలీస్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ప్రధాన అతిథిగా ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రజా సంబంధాల అధికారి ఎస్. నవీన్ శిక్షణలో సఫలంగా పాల్గొని, రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, నవీన్ ని అభినందిస్తూ ప్రజా సంబంధాల విభాగం పోలీస్ వ్యవస్థకు ముఖచిత్రం వంటిది, శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను జిల్లాలోని పోలీస్ ప్రజా సంబంధాల పనిలో ఉపయోగించి మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ జి పి (పి%డ%ఎల్) రమేష్ రెడ్డి ఐపీఎస్, డి సి పి ( సి ఏ ఆర్) రక్షిత మూర్తి ఐపీఎస్, శిక్షణా సమన్వయకర్త మధుసూదన్, మరియు తెలంగాణ సురక్ష బృందం సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
14 నవంబరు 2025

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన ఆలేరు విద్యార్థులు



**తెలకపల్లి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో ఈ నెల 10న బాలుర ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన అస్మితా ప్రోగ్రాంలో భాగంగా అథ్లెటిక్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కొరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖేలో భారత్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో మండలంలోని ఆలేరు పాఠశాల పదవ తరగతి విద్యార్థి బి. నందిని అండర్ 16 విభాగంలో జాబలిన్త్రోలో ప్రతిభా కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది, అదేవిధంగా ఏడవ తరగతి విద్యార్థి ఎం. మధుప్రియ ట్రాయితాలీన్ సి గ్రూపులో ప్రతిభా కనబరిచినట్టు హెచ్ఎం. నరహరి, పిడి బాలయ్య తెలిపారు, ఏ ఏ పీసీ చైర్మన్ అమృతమ్మ, గ్రామస్తులు విజేత విద్యార్థులను అభినందించారు.

## మఖ్తల్ లో డిగ్రీ ఎగ్జామ్ సెంటర్ కు గ్రీన్ సిగ్నల్ ...

### ఈ ఏడాది నుంచే తీరనున్న డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలు ...

### మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో...



**మక్తల్ సూర్య న్యూస్ :** మక్తల్ ప్రాంత డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలకు మంత్రి వాకిటి శ్రీహరి చెక్ పెట్టారు. ఏండ్ల తరబడి డిగ్రీ పరీక్షలు రాసేందుకు మక్తల్ విద్యార్థులతో పాటు... చుట్టుపక్కల మండలాలు కృష్ణ ,మాగనూరు, నర్వ, ఉట్కూరు ప్రాంతాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు... డిగ్రీ పరీక్షలు రాయాలంటే దాదాపు100 కిలోమీటర్లకు పైగా ప్రతిరోజు ప్రయాణించి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లి... డిగ్రీ పరీక్షలు రాయాల్సిన దుస్థితి గతంలో ఉండేది. అయితే సమస్య మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి వచ్చిన వెంటనే... పాలమూరు యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి పట్టణ కేంద్రంలోనే డిగ్రీ ఎగ్జామ్ సెంటర్ ను ఏర్పాటు చేసి.. ఇకపై డిగ్రీ పరీక్షలు మక్తల్ పట్టణంలోనే విద్యార్థులు రాసే విధంగా ఈ ఏడాది నుంచే అమలయ్యేలా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకోవడంతో డిగ్రీ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ... మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి వాకిటి శ్రీహరి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. డిగ్రీ కాలేజీ కోసం మినీ స్టేడియంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా డిగ్రీ విద్యార్థులు చదువుకునేలా ఏర్పాటు చేశారని, తాజాగా మక్తల్ లోనే డిగ్రీ పరీక్షలు రాసేలా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకున్నారని... అతి త్వరలో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాన్ని సైతం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్,నాయకులు కట్టా సురేష్ గుప్తా, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, సీనియర్ నాయకులు గాయత్రి అనిల్, బోయ వెంకటేష్, గుంతలి రవి, మిస్కిన్ నాగరాజు, వాకిటి భాస్కర్, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన రహదారిని పట్టించుకోవాలి సార్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని దాసుపల్లి గ్రామానికి చెందిన అడ్డరోడును పట్టించుకోవాలి సారు.. అంటూ గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు, గ్రామం నుంచి ప్రధాన రోడ్డు గేటు వరకు 2. కిలోమీటర్ల వరకు పైగా దూరం రాకపోకలు చేయడానికి తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు, మార్గం మధ్యలో రెండు చోట్ల గల కల్వర్టులు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిని పోయాయి, కల్వర్టుల వద్ద మొరం మట్టి కొట్టుకుపోయి సిమెంట్ పైపులు, రాళ్ల గుండ్లు, కంకర, తేలిపోయి వాహనదారులు, ఎద్దుల బళ్ళు, రాక పోకలకు తీవ్ర ఆటంకాలు కలిగిస్తున్నాయి, ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కల్వర్టుల మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు, తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

## భూమిక మల్టి పర్పస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మండలంలో చైతన్య భూమిక మల్టీపర్పస్ సెంటర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం ర్యాలీ తీస్తూ విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఉపాధ్యాయ బృందం చైతన్య భూమిక సమస్త టీం అధ్యక్షురాలు కేసి బాయి, చిన్నయ్య, లాలు, కృష్ణయ్య, భీమ్రాజ్, గోవిందమ్మ, ఆశ వర్కర్స్ తదితర పెద్దలు పాల్గొని డ్రస్సుపై క్లుప్తంగా వివరించడం జరిగింది అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగింది.

## ఊట్కూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఊట్కూర్ సూర్య న్యూస్ : ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో 24 గంటలపాటు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల సరఫరా తదితర అంశాలపై కలెక్టర్ ఆరాతీశారు. వైద్య సిబ్బంది వివరాల ప్రకారం, సెప్టెంబర్ నెలలో 9, అక్టోబర్ నెలలో 6 ప్రసవాలు జరిగాయి. ఆస్పత్రి పరిధిలోని సబ్ సెంటర్ల సంఖ్య, టీబీ పరీక్షల నిర్వహణ పద్ధతులపై కూడా కలెక్టర్ విచారించారు. ప్రసవాల గదికి తలుపు లేకపోవడం గమనించిన కలెక్టర్ వైద్య సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని, అజాగ్రత్త, అలసత్వం వద్దని హెచ్చరించారు. తదుపరి శిథిలావస్థలో ఉన్న పాత పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, భవన నాణ్యతను ఆర్ అండ్ బి మరియు పంచాయతీ శాఖ అధికారులతో ధృవీకరించాలనీ, ఆ భవనాన్ని కూల్చివేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్రనాయక్, తహసీల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, ఎంపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి. - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని, క్రీడతో మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మాట్లాడారు, చిన్ననాటి నుండే విద్యతోపాటు క్రీడల పై ఆసక్తి చూపాలని ఆయన సూచించారు, క్రీడలతో శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు, క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో కూడా వెసులుబాటు ఉంటుందన్నారు, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఆయన వివరించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, సీఐ నాగార్జున, నాయకులు ఆనంద్ కుమార్, భూపతిరెడ్డి, సంజీవ యాదవ్, జిల్లెల్ల రాములు, రమకాంత్ రెడ్డి, కొండల్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, క్రీడాకారులు, తదితరులు ఉన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు రూ.500 బోనస్**

**- మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ప్రతి క్వింటాకు రూ. 500 బోనస్‌తో పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. సోలార్ ప్రాజెక్టులు, పెట్రోల్ బంకులు, ఇందిరా క్యాంటీన్లు, ఐకెపి సెంటర్ల ద్వారా మహిళలకు కమిషన్లు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఉద్దేశమని తెలిపారు. అలాగే రాష్ట్రంలో రైతు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలను నెరవేర్చుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, సీఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచి ఇంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,ఏవో రమేష్ నాయక్, ఏపీఎం తిరుపతయ్య, ఏఈఓ మహేష్, పంచాయతీ సెక్రెటరీ ప్రదీప్ రావు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, గ్రామ మహిళా సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు, రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే జీ ఎం ఆర్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** మత్స్యకారుల కుటుంబాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డాకుల మండల పరిధిలోని రాచాల చెరువులో మత్స్యకారులు, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చేప పిల్లలను వదిలిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మత్స్యశాఖను భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వాకిటి శ్రీహరి మత్స్యశాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తున్నారని అన్నారు. ఈసారి 82 మిల్లీమీటర్ల పెద్ద సైజు ఒక లక్షా ఎనిమిది వేల చేప పిల్లలను రాష్ట్రంలోని 26 వేల చెరువులో 88 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను100 శాతం సబ్సిడీతో పంపిణీ చేసిందన్నారు. అనంతరం శాఖపూర్ లో వాల్మీకి భవన ప్రారంభోత్సవం చేశారు. కాటవరం లో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో స్నేహ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు షూలు, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757